మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్‌ను కలిసిన మున్సిపల్ చైర్మన్



వైరాటౌన్, సెప్టెంబర్ 21: హైదరాబాద్‌లో కమిషనర్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ పివి.గౌతమ్‌ను వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ మర్యాదపూర్వకంగా కలిశారు. వైరా మున్సిపాలిటీ అభివృద్ధికి తోడ్పడాలని వారిని కోరారు. ఆయన వెంట నాయకులు దేవళ్ళ గోవిందరావు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పరిశీలన పూర్తి చేయాలి



రికార్డులు పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

ముదిగొండ, సెప్టెంబర్ 21 : ఓటర్ జాబితా పరిశీలన త్వరగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ అన్నారు. శనివారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బందితో మాట్లాడారు. కొత్త ఓటర్ నమోదుపై అవగాహన కల్పించాలని, ధరణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దని, వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సునీత ఎల్జిబిత్, సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరా డెయిరీ స్థలాన్ని పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

విజయ చిల్లింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ శ్రీజ, అధికారులు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 21: ఎర్రుపాలెంలోని ప్రభుత్వ విజయ డెయిరీ, బీఎంసీయూ పాలశీతలీకరణం కేంద్రం, గ్రామపంచాయతీ బిల్డింగ్, ఇందిరా డెయిరీ కేటాయించిన స్థలాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ శ్రీజ, డీఆర్‌డీవో సన్యాసయ్య పరిశీలించారు. దీనికి సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఈజీఎస్ అడిషనల్ ప్రాజెక్టు అధికారి శ్రీనివాసరావు, ఎంపీడీవో సురేంద్ర, ఎంపీవో శ్రీలక్ష్మి, డైరీ ఏపీఎం జే లక్ష్మణరావు, ఎర్రుపాలెం ఏపీఎం కే వెంకటేశ్వర్లు, ఇందిరాడైరీ నియోజకవర్గ అధ్యక్షుడు కే అన్నపూర్ణ, కార్యదర్శి వెంకటరమణ, ఏపీవో నాగరాజు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.

పెద్దాసుపత్రిని సందర్శించిన కమిషనర్



వివరాలు సేకరిస్తున్న కమిషనర్, యుగంధర్

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 21 : జిల్లా సార్వజనీన ఆసుపత్రిని ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ శనివారం సందర్శించారు. ఓపీ, ఐబీ, జనరల్ వార్డులను వారు పరిశీలించారు. స్థానికంగా విధులు నిర్వహిస్తున్న పారిశుధ్య, ఇతర విభాగాల్లో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ కార్మికులకు నెలనెలా వేతనాలు సరిగా అందడం లేదని వారి దృష్టికి తీసుకవెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రాంగణంలో పేరుకపోయిన వ్యర్థాలను తొలగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్‌కుమార్, డిప్యూటీ మేయర్ ఫతిమా జోహర్, పలువురు వైద్యాధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

రెజోనెన్స్ శ్రీనగర్‌లో రెడ్ కలర్ డే

రెడ్ కలర్ డే వేడుకల్లో విద్యార్థులు

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 21: నగరంలోని రెజోనెన్స్ శ్రీనగర్ పాఠశాలలో రెడ్ కలర్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులంతా రెడ్ డ్రస్‌లో అలరించారు. ఎరుపు రంగు ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్స్ కొండా శ్రీధర్‌రావు, కృష్ణవేణి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని ప్రతిరోజూ తీసుకోవాలి

రఘునాథపాలెం: సీమంతాలు చేస్తున్న ఐసీడీఎస్ అధికారులు, చింతకాని: గర్భిణులకు సీమంతాలు చేస్తున్న తహసీల్దార్, పెనుబల్లి: కుప్పెనకుంట్లలో..

రఘునాథపాలెం, సెప్టెంబర్ 21: అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు అందించే ఆరోగ్యలక్ష్మి భోజనాన్ని తప్పక ప్రతిరోజూ తీసుకోవాలని తహసీల్దార్ లూథర్‌విల్సన్ సూచించారు. పోషణ మాసోత్సవంలో భాగంగా మండల కేంద్రం రఘునాథపాలెం రైతువేదికలో గర్భిణులకు శనివారం సామూహిక సీమంతల కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. పుట్టింటిని మైమరపించేలా గర్భిణులకు చీరెలు, గాజులు, పసుపు, కుంకుమ, పూలతో ఒడి నింపారు.. అనంతరం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. సీడీపీవో వీరభద్రమ్మ, సూపర్‌వైజర్లు వెంకటమ్మ, వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ముదిగొండలో..

ముదిగొండ, సెప్టెంబర్ 21: పౌష్టికాహారంపై అశ్రద్ధ వహించవద్దని సీడీపీవో కమలప్రియ అన్నారు. శనివారం మండలంలోని చిరుమర్రి రైతు వేదికలో పోషక మాసోత్సవాలు నిర్వహించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన్న చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్ స్వామి, ఏసీడీపీవో శారదా శాంతి, సూపర్‌వైజర్లు ఉమారాణి, లలిత, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

చింతకానిలో..

చింతకాని, సెప్టెంబర్ 21: చింతకాని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాల ముగింపు కార్యక్రమం శనివాం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మీ కార్యక్రమం ద్వారా అంగన్‌వాడీల్లో నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు. అనంతరం 50మంది గర్భిణీలకు సీమంతాలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో రేబెల్లి రామయ్య, మండల వైద్యాధికారి మహ్మద్ ఆల్తాఫ్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, బాలింతలు, గర్భిణులు పాల్గొన్నారు.

తాళ్ల చెరువులో..

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 21: పోషణ మహోత్సల్లో భాగంగా మండలంలోని తాళ్లచెరువు అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శనివారం గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రసన్న నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీవో సరస్వతి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, టీచర్లు పాల్గొన్నారు.

కుప్పెనకుంట్లలో..

పెనుబల్లి, సెప్టెంబర్ 21: మండలంలోని కుప్పెనకుంట్లలో పోషణమాసాన్ని పురస్కరించుకుని శనివారం సీడీపీవో నిర్మలాజ్యోతి ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతాలు, పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రతాప్, పెనుబల్లి, తల్లాడ ఏసీడీపీవోలు మెహరున్నిస్సాబేగం, మహబూబ్ అలి, సెక్టార్ సూపర్‌వైజర్లు రాజారత్నం, మల్లేశ్వరి, అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు పాల్గొన్నారు.

న్యాయ విజ్ఞాన సదస్సు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 21: స్థానిక కాకతీయ డిగ్రీ, పీజీ కళాశాలలో లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, 6వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి ఎస్కే మీరాఖాసీంసాహేబ్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో 6వ అదనపు న్యాయమూర్తి ఎం.శ్రీనివాస్, సీనియర్ సివిల్‌జడ్జీ మీరాఖాసీం, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తేళ్లూరి ఆదమ్స్, న్యాయవాదులు పాల్గొన్నారు.

బోధన ఫీజులు విడుదల చేయాలి

బోధన ఫీజులు, ఉపకార వేతనాలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ డిమాండ్ చేశారు. నగరంలోని గిరిప్రసాద్ భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రియంబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు.

సాగునీటి విడుదలలో ప్రభుత్వ తాత్సారం తగదు

చింతకాని, సెప్టెంబర్ 20: సాగర్ ఆయకట్టు పరిధిలో పంట పొలాలకు సాగునీటి విడుదలలో ప్రభుత్వ తాత్సారం తగదని సీపీఎం మండల కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అన్నారు. శనివారం మండలంలోని ప్రొద్దుటూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం సాగునీటిని విడుదల చేసి ఎండుతున్న పంటలకు ప్రాణం పోయాలని, ప్రస్తుతం సాగునీరు లేక ఆయా పంటపొలాలు బీళ్ళు వారుతున్నాయని అన్నారు. 20రోజుల క్రితం కురిసిన వర్షాలకు సాగర్‌కాల్వకు భారీ గండి పడగా ప్రభుత్వ యంత్రాంగం గండికి నేటికి మరమ్మతులు చేయలేక పోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా మారిందని అన్నారు. సీపీఎం నాయకులు పులి యజ్ఞనారాయణ, తూములూరి సత్యం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ రవిచంద్రను కలిసిన రాయ్‌చూర్ మాజీ ఎమ్మెల్యే

పాపిరెడ్డిని సన్మానిస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

హైదరాబాద్, సెప్టెంబర్ 21 (నమస్తే తెలంగాణ): బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, మున్నూరుకాపు సంఘం గౌరవాధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్రను కర్ణాటకలోని రాయ్‌చూర్ మాజీ ఎమ్మెల్యే పాపారెడ్డి కలిశారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన పాపారెడ్డిని రవిచంద్ర శనివారం బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసానికి ఆహ్వానించారు. పాపారెడ్డిని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం పాపారెడ్డితో పాటు రాయ్‌చూర్ మున్నూరు కాపు సంఘం బాధ్యులు నర్సారెడ్డి, కృష్ణమూర్తి, శేఖర్‌రెడ్డి, నర్సింహులు, ప్రతాపరెడ్డి, మహేందర్‌రెడ్డి, మునిరెడ్డి, రాజేందర్‌రెడ్డి, మల్లేశ్‌కు విందు ఏర్పాటు చేశారు. ఇందులో తెలంగాణ మున్నూరుకాపు సంఘం నాయకులు రౌతు కనుకయ్య, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్, ఊసా రఘు, మరికల్ పోత సుధీర్‌కుమార్, భేతి శ్రీధర్ ఉన్నారు.

పలువురిని పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్

పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజు

మధిర, సెప్టెంబర్ 21: మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి గ్రామంలో అనారోగ్యానికి గురైన బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్ తొగరు వరలక్ష్మీఓంకార్, ఐలూరి ఉమామహేశ్వరరెడ్డి కుటుంబ సభ్యులను శనివారం జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు పరామర్శించారు. అనంతరం దేవబత్తిని ప్రమీల మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల సెక్రటరీ బొగ్గుల భాస్కర్‌రెడ్డి, అరిగె శ్రీనివాసరావు, కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు, నాయకులు ముత్తవరపు ప్యారీ, పుచ్చకాయల వెంకటనారాయణ, జల్ల కృష్ణారావు, సురవయ్య, జెల్ల వెంకటేశ్వర్లు, కోసంగి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చిన్నప్పటి నుంచే పుస్తకాలపై మక్కువ పెంచుకోవాలి

కొణిజర్ల, సెప్టెంబర్ 21: చిన్నప్పటి నుంచే పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలని జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. శనివారం మండలంలోని తనికెళ్ల ఎంపీపీఎస్‌లో పీటీఎం నిర్వహణలో భాగంగా ఎన్ఆర్ఐ వాసవి అసోసియేషన్ (ప్రవాస భారతీయ వాసవీ సంఘం) సహకారంతో రూ.25 వేలు విలువ గల లైబ్రరీ పుస్తకాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. పాఠశాలలో ప్రతి నెల మూడో శనివారం పీటీఎం ఉంటుందని, తల్లిదండ్రులందరూ పాల్గొనాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం , సీఆర్‌పీ పాల్గొన్నారు.

విద్యార్థులకు భూసార పరీక్షలపై అవగాహన

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 21: మండలంలోని కేంద్రీయ విద్యార్థులకు శనివారం ఖమ్మం భూసార పరీక్షా కేంద్రం వ్యవసాయశాఖ అధికారి బాలప్రకాశ్ భూసార పరీక్షల విధానంపై అవగాహన కల్పించారు. పాఠశాలలో జరిగిన కార్యక్రమానికి కూసుమంచి డివిజన్ వ్యవసాయశాఖ అధికారి బీ సరిత హాజరై మట్టి సేకరణ, ల్యాబ్ నిర్ధారణ, తద్వారా రైతుకు కలిగే ప్రయోజనాలను అధికారులు వివరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి ఉమా నగేష్, విస్తరణ అధికారి ఆదర్శ్, ప్రిన్సిపల్ కవిందర్ రాయ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సండ్ర

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 20: మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య తన కుమారుడు భార్గవ్‌తో కలిసి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను శనివారం హైదరాబాద్‌లో కలిశారు. తన పెద్ద కుమారుడు భార్గవ్ వివాహానికి రావాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను కేటీఆర్‌కు అందజేశారు.

మమత వైద్యశాలకు మాజీ సిపాయి భౌతికకాయం అప్పగింత

మమత వైద్యశాలకు అప్పగిస్తున్న శ్రీనివాసరావు భౌతికకాయం

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 21 : ఖమ్మం నగరంలోని 31వ డివిజన్‌కు చెందిన సీనియర్ సిటిజన్, మాజీ సిపాయి ఏపూరి శ్రీనివాసరావు(81) భౌతికకాయం నగరంలోని మమత వైద్యశాలకు అప్పగించారు. శ్రీనివాసరావు శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. 2013లో తన భార్య, పిల్లల సంతకాలతో తన భౌతికకాయాన్ని మమత వైద్యశాలకు అప్పజెప్పాలని వీలునామా రాశారు. అన్నం ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరావు సమక్షంలో శనివారం మమత వైద్యశాలకు శ్రీనివాసరావు భౌతికకాయాన్ని కుటుంబసభ్యులు అప్పగించారు. అంతకుముందు మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, యర్రా శ్రీకాంత్, బండారు యాకయ్య, ఆర్జేసీ కృష్ణ, హరినాథ్‌బాబు, ఆయా పార్టీల నాయకులు సందర్శించి నివాళి అర్పించారు.

వయోవృద్ధుల అవార్డులకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం వ్యవసాయం, సెప్టెంబర్ 21 : జిల్లాలో విశిష్ట సేవలు అందిస్తున్న వయోవృద్ధులు వయోవృద్ధుల అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కే రాంగోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అక్టోబర్ 1 అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా పురస్కారాలు అందజేయనున్నట్లు తెలిపారు. www.wdsc.telangana.gov.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు డౌన్‌లోడ్ చేసుకొని, హైదరాబాద్‌లోని మలక్‌పేటలో ఉన్న రాష్ట్ర వయోవృద్ధులశాఖ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీలోపు అందజేయాలని పేర్కొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 21 : ఖమ్మం నగరంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని టీజీఎన్‌పీడీసీఎల్ ఖమ్మం టౌన్-2 ఏఈ నాగేశ్వరరావు, టౌన్-3 ఏఈ తావుర్యా శుక్రవారం వేరు వేరు ప్రకటనల్లో తెలిపారు. టౌన్-2 పరిధిలోని 33/11 కేవీ బుర్హాన్‌పురం సబ్‌స్టేషన్ పరిధిలో 11కేవీ బస్టాండ్ ఫీడర్‌లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం ఉంటుందన్నారు. ఈ ఫీడర్ పరిధిలో పాత బస్టాండ్, బస్‌డిపో రోడ్డు, సాయిబాబా ఆలయం రోడ్డు, మామిళ్లగూడెం, ఆర్‌డీవో ఆఫీస్ పరిధిలో ఉంటుందని పేర్కొన్నారు. టౌన్-3 పరిధిలోని 33/11కేవీ ప్రభుత్వ ఆసుపత్రి సబ్‌స్టేషన్ పరిధిలో ఉదయం 9 నుంచి 12 గంటల వరకు అంతరాయం ఉంటుందని తెలిపారు. సహకారనగర్, గట్టయ్యసెంటర్, వైరారోడ్డు, జమ్మిబండ ప్రాంతం, వీడీవోస్ కాలనీ, ద్వారకానగర్, మున్సిపల్ కార్యాలయం ప్రాంతం, ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంతాల్లో అంతరాయం ఉంటుందని వివరించారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

28న జాబ్ మేళా

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 21:నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి ఎన్.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ యువతకు ఎంట్రీ లెవల్ కెరీర్ అవకాశాన్ని అందించడానికి అనేక సంస్థలు పాల్గొంటున్నాయని పేర్కొన్నారు.

జీవో నిబంధనలను మార్చాలి

రేషనలైజేషన్ జీవో 25 అమలు చేయాలని జిల్లా కలెక్టర్‌లను ఆదేశించడాన్ని యూటీఎఫ్ జిల్లా కమిటీ శనివారం ఒక ప్రకటనలో ఖండించారు. అశాస్త్రీయమైన సర్దుబాటు ప్రక్రియను నిలుపుదల చేయాలని, బదిలీ అయిన ఎస్‌జీటీలను వెంటనే రిలీవ్ చేయాలని సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు, నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్ శ్రీమతి మండడి వరలక్ష్మీ భర్త సత్యనారాయణ రెడ్డి, గృహిణి R/o కొత్తూరు (ధంసలాపురం), 16వ డివిజన్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, ఖమ్మం జిల్లా వారి సూచనల మేరకు యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింట్ శ్రీమతి మండడి వరలక్ష్మీ గారు, ఖమ్మం నగరం విజయనగర్ కాలనీ వాసి శ్రీ తిరుక్కోవ్లూరి శరత్‌కుమార్ తండ్రి రవీందర్ మరియు శ్రీమతి కొడుమూరు నీరజ భర్త హేమాద్రి R/o బోనకల్ రోడ్, ఖమ్మం నగరం గార్ల పేరు మీద పట్టా ఉండబడి వారి స్వాధీన అనుభవంలో ఉన్న ఈ దిగువ పేర్కొన్న వ్యవసాయ భూమి కొనుగోలు చేయుటకు నిర్ణయించుకొని, కొంత సొమ్ము బయానాగా ఇచ్చి ఎగ్రిమెంట్ చేసుకున్నారు. కావున ఇట్టి క్రయం పై ఎవరికైనా ఏవైనా అభ్యంతరాలు కానీ, ఆక్షేపణలుకానీ, ఇతరత్ర క్లెయిమ్‌లు ఏమైనా ఉన్నచో, ఈ ప్రకటన వెలువడిన (7) రోజులలోపు లాయర్ గారికి గాని లేదా క్లయింట్ వరలక్ష్మీ గారికి గాని లిఖిత పూర్వకంగా తెలియజేయగలరు. లేనిచో ఎవరికి ఏ రకమైన అభ్యంతరాలు లేవని భావించడి, భూమి కొనుగోలు చేయబడును.

నోటీస్ షెడ్యూల్డ్ ఆస్తి

ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం, జుజ్జులరావు పేట రెవిన్యూ గ్రామ సర్వే నంబర్లు 338/5/1, 338/5/2/2 మరియు 338/5/2/1 నందు ఏకఖండంగా గల వ్యవసాయ భూమి మొత్తం విస్తీర్ణం ఎ. 1.15 గుంటలు (మొత్తం 55 గుంటల) భూమికి హద్దులు. తూర్పు: బైరిశెట్టి రోజాగారి వ్యవసాయ భూమి, పడమర: బైరిశెట్టి రోజాగారి వ్యవసాయ భూమి, ఉత్తరం: కురం రవిగారి వ్యవసాయ భూమి. దక్షిణం: కురం పద్మగారి వ్యవసాయ భూమి.

సం/- మచ్చా నగేష్ బాబు, అడ్వకేట్, ఖమ్మం, మొబైల్ : 9440892100

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

వైరారూరల్, సెప్టెంబర్ 21: మండలంలోని సోమవరం, తాటిపూడి, జింకలగూడెం, కోస్తాల, రెబ్బవరం, గొల్లపూడి, గండలపాడు, స్నానాల లక్ష్మీపురం, స్టేజీపినపాక, వైరా టౌన్ పరిధిలో నేడు 11 కేవీ విద్యుత్ లైన్ మరమ్మతులో భాగంగా ఉదయం 8 నుంచి 10 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ అధికారులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

అన్నదానం

వైరారూరల్, సెప్టెంబర్ 21: మండలంలోని గన్నవరం గ్రామంలో శనివారం బహుజన అభ్యుదయ సేవా సమితి ఆధ్వర్యంలో వృద్ధులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం రాంబాబు, ఆదూరి ఆనందం, ఆదూరి మణి, మోదుగు వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యతో పాటు క్రీడల్లో రాణించాలి

మధిర, సెప్టెంబర్ 21: విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించాలని మధిర పట్టణ ఎస్సై సంధ్య విద్యార్థులకు సూచించారు. పట్టణంలోని టీవీఎం స్కూల్‌లో మూడు రోజుల పాటు జరిగిన క్రీడా పోటీల్లో విజేతలకు శనివారం బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జయపజయాలు సాధారణ విషయమని, గెలుపొందిన వారు మరింత ఉత్సాహంతో ముందు జరగబోయే జోనల్, జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొని విజేతలుగా నిలవాలన్నారు. కార్యక్రమంలో ఎ ఒఈవో వై ప్రభాకర్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మధిర మండల సెక్రటరీ వై చిన్ని, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మడుపల్లి విద్యార్థుల ఎంపిక

మధిర, సెప్టెంబర్ 21: పట్టణంలోని టీవీఎం పాఠశాలలో మూడురోజుల పాటు నిర్వహించిన మధిర మండలస్థాయి క్రీడల్లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మడుపల్లి విద్యార్థులు ప్రతిభ కనబరిచి జోనల్‌స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సీనియర్స్ కబడ్డీలో వీ శరణ్య, ఎం ప్రగతి, జీ యశస్విని, కే కావేరి, సీహెచ్ సంపత్‌కుమార్, ఎం మనోజ్, టీ తేజ, జూనియర్స్ కబడ్డీలో సైమన్, మల్లికార్జున్, కే గోపికృష్ణ, యు చంద్, కే హర్షిణి, వేల్పుల లావణ్య ఎంపికైన విద్యార్థులను హెచ్ఎం తోట నర్సింహారావు, ఏఎపీసీ చైర్మన్ వేమిరెడ్డి నాగలక్ష్మి, ఉపాధ్యాయులు బీ జ్ఞానేశ్వరచారి, బూసా కోటేశ్వరరావు, కే ఆదాం, పీ కిషోర్, టీ జ్యోతిర్మయి, ఎస్ శ్రీదేవి, పీఈటీ మాధవరావు అభినందించారు.

కేజీబీవీ విద్యార్థుల ప్రతిభ

పెనుబల్లి, సెప్టెంబర్ 21: ఈ నెల 19, 20 తేదీల్లో జరిగిన మండల స్థాయి పోటీల్లో కేజీబీవీ స్కూల్ విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు పాఠశాల స్పెషలాఫీసర్ సీహెచ్ వెంకటరమణ తెలిపారు. అండర్-14 కబడ్డీలో ప్రథమ స్థానం, అండర్-14 ఖోఖోలో ద్వితీయస్థానం సాధించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పాఠశాల స్పెషల్ ఆఫీసర్ వెంకటరమణ, పీఈటీ ఇ.కృష్ణకుమారి, పాఠశాల సిబ్బంది అభినందించారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి



ఈసం లోకేశ్ (ఫైల్)

కొణిజర్ల, సెప్టెంబర్ 21: విధి నిర్వహణలో ఉండగానే గుండె పోటుతో కానిస్టేబుల్ మృతిచెందిన ఘటన కొణిజర్లలో శనివారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. ఎస్సై గుగులోతు సూరజ్ తెలిపిన ప్రకారం.. ఈసం లోకేష్(45) కొణిజర్ల పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా నాలుగేళ్లుగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం రాత్రి విధులకు వచ్చిన లోకేశ్ తెల్లవారుజామున మూత్ర విసర్జనకు వెళ్తూ కింద పడిపోయాడు. తోటి సిబ్బంది గమనించి పరిశీలించగా అప్పటికే మృతిచెందినట్లు గుర్తించారు. మృతుడి స్వగ్రామం కొత్తగూడెం కాగా ఖమ్మంలో నివాసం ఉంటున్నారు. మృతునికి భార్య, కూతురు, కుమారుడు ఉన్నారు. లోకేష్ మృతదేహాన్ని వైరా సీఐ సాగర్‌నాయక్, వైరా ఏసీపీ ఎం.ఎ.రెహమాన్ సందర్శించి నివాళి అర్పించారు. ఖమ్మం మార్చురీలో పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కొత్తగూడెం తరలించారు.

సత్తుపల్లి బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సీతారామరాజు

సత్తుపల్లి టౌన్, సెప్టెంబర్ 21: సత్తుపల్లి జేవీఆర్ ఓసీలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న గుడివాడ సీతారామరాజును సత్తుపల్లి బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నుంచి సత్తుపల్లి బ్రాంచ్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీగా గుడివాడ సీతారామరాజుకు నియమించినట్లు నియామకపత్రం అందజేశారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి

ముదిగొండ, సెప్టెంబర్ 21: తెలంగాణ ఉద్యమకారుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని తహసీల్దార కార్యాలయంలో శనివారం నిర్వహించారు. తొలుత బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో తహసీల్దార్ సనీత ఎల్జిబిత్, ఆర్ఐ ప్రసన్న కుమార్, ఏడీసీ నాగలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

వేంసూరు, సెప్టెంబర్ 21: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న కే విజయ్, సీహెచ్ పావనీ జాతీయ ఉపకార వేతనాలకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం బొంతు శ్రీనివాసరావు తెలిపారు. ఒక్కొక్కరికి రూ.వెయ్యి, మెమోంటోను జీవశాస్త్ర ఉపాధ్యాయుడు బీకే నర్సింహారావు అందజేశారు.

అర్హులైన ప్రతి కుటుంబానికి రుణమాఫీ

చింతకాని, సెప్టెంబర్ 21: రుణమాఫీ కోసం జరుగుతున్న కుటుంబ నిర్ధారణ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని, అర్హులైన ప్రతి కుటుంబానికి రుణమాఫీ జరుగుతుందని మధిర ఏడీఏ విజయచంద్ర అన్నారు. శనివారం చింతకాని రైతువేదికలో జరుగుతున్న రుణమాఫీ కుటుంబ నిర్ధారణ సర్వే తీరును పరిశీలించి సంబంధిత ఏఈవోలకు పలు సూచనలు చేశారు. స్థానిక రైతులతో పలు సమస్యలపై చర్చించి అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ జరిగేలా ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. మండల వ్యవసాయాధికారి, ఏఈవోలు, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ Canara Bank Syndicate

ఖమ్మం బ్రాంచి
ఇ.నెం. 1-7-70/71, మధుకాంప్లెక్స్, జూబ్లీపుర, గాంధీ చౌక్, ఖమ్మం - 507003.

వాహనాల వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ ద్వారా వేలం వేయబడుతున్న దిగువ తెలిపిన వాహనం కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆఫర్లు కోరబడుచున్నవి.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన /ఛార్జ్ చేయబడిన దిగువ వివరించిన వాహనం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అదే"** ప్రాతిపదికన పైన తెలిపిన చిరునామా వద్ద **10.10.2024** న **ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల** వరకు బహిరంగ వేలంలో విక్రయించబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

Sl No.	Name of the Borrower	Description of Vehicle / Model	Registered No. &	Reserve Price (In Rs)
1	పి. అశోక్‌కుమార్ తండ్రి: బాలానందం	TVS KING DS BSIII 08/2014 AUTO RICKSHAW	TS 04 UA 2179	23,000/-
2	జంగం మోహన్‌రావు తండ్రి: వెంకటేశ్వర్లు	TVS KING DS BSIII 07/2014 AUTO RICKSHAW	TS 04 UA 1746	23,000/-
3	ఉండేటి గణేష్ తండ్రి: వెంకయ్య	TVS KING DS BSIII-07/2014 AUTO RICKSHAW	TS 04 UA 1229	23,000/-
4	గంధం వేణుగోపాల్ తండ్రి: పుల్లయ్య	TVS KING DS BSIII 10/2014 AUTO RICKSHAW	TS 04 UA 3545	23,000/-
5	మెస్సర్స్ అశోక్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ ప్రొ॥ ఎన్. సుకన్య	TATA ACE FACELIFT HT BSIC 11/2016	TS 04 UB 8600	1,45,000/-
6	మెస్సర్స్ శిరిడిసాయి హార్వెస్టర్ ప్రొ॥ ఇస్లావత్ బుజ్జి, భర్త:నాగులు	HARVESTER EICHER 557 TRACTOR BS IIIA	TS 04 ES 8265	1,25,000/-
7	మెస్సర్స్ హేమంత్ ట్రావెల్స్ C/O వెంగళరావు బానోత్ **మామిళ్లగూడెం బ్రాంచి**	TATA INDICA V2 LS BSIII 02/2016	TS 04 UB 2839	70,000/-

1. కెనరా బ్యాంక్ పేరున రిజర్వు ధరలో 10% బయానా DD (గెలుపొందని బిడ్డర్లకు వాపసుచేయబడుతుంది) మరియు ఆఫర్ లెటర్‌తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి. **2.** వేలం తేదీ & సమయం: శాఖ ఆవరణలో **10.10.2024** న **ఉ. 11:00 గం.ల నుండి మ. 12:00 గం.ల** వరకు. **3.** కొటేషన్లు దాఖలు కొరకు చివరి తేది: **09-10-2024**న సా. **5.00** గం.ల వరకు. **4.** గెలుపొందిన బిడ్డరు **09.10.2024** లోగా నగదు/DD ద్వారా ఆఫరు మొత్తాన్ని చెల్లించాలి, లేని యెడల బయానా మొత్తం జప్తు చేయబడుతుంది మరియు ఎట్టి పరిస్థితులలో వాపసు చేయబడదు. **5.** సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనిఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. **6.** కాగోరు బిడ్డరు బిడ్ దరఖాస్తుతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. **7.** ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ నిబంధనలు మార్చుటకు ఆధీకృత అధికారి హక్కును కలిగి ఉన్నారు. **గమనిక:** ఆసక్తి గల బిడ్డరు వాహనంపై ఉన్న గ్యారేజ్ చార్జీలు, ట్యాక్సులు, రిపేర్ చార్జీలు మొదలగువంటి బకాయిలను భరించాల్సి ఉంటుంది. తదుపరి వివరాలకు సంప్రదించండి: **మేనేజర్: 9448117115.**

తేది: 21-09-2024, ప్రదేశం: వరంగల్ — సం./- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331771-All

PASSPORT LOST

I, **GULAM SAMDANI,** S/o. GULAM MOHIUDDIN, R/o. H.No. 8-9-1N0001, INSIDE FORT, KHAMMAM URBAN, Khammam CITY & Khammam Dist that while shifting my home in Khilla Bazar from rented house to own house lost my Passport **(No: E3410589)** Those who found it please inform to below numbers
Cell : 9293712198

ఒరిజినల్ డాక్యుమెంట్ పోయినవి

సర్వదేవబట్ల ప్రవీణ్‌కుమార్, S/o. సుధాకర్ రావు, నివాసం : ఇ.నెం. 3-7-157, పంపింగ్‌వెల్ రోడ్డు, ఖమ్మం అర్బన్ మం॥, ఖమ్మం జిల్లా అను నా క్లయింట్ ఖమ్మం నుండి వరంగల్ X రోడ్డు వెళ్తుండగా మార్గమధ్యలో ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్స్ **(Gift Deed No. 5981/2021 and Sale Deed No: 7308/2018)** పోయినవి. దొరికినవారు సంప్రదించగలరు. సెల్:**9866598576**

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ

నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073

నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616